## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.23.07.2018.**

# ఈవ్‌టీజర్స్ పెడదోవ మార్గాన్ని విడనాడాలి లేక పోతే కఠిన చర్యలు

## పట్టుబడిన 71 మంది ఈవ్‌టీజర్స్‌కు "మహిళా రక్షణ కేంద్రంలో" కౌన్సిలింగ్

సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలకు క్షేత్రస్థాయిలో పరిష్కార మార్గాలు చూపి వారికి తగు రీతిలో న్యాయం చేసి, మరియు వారికి సాధికారికతను అందించేందుకు ప్రభుత్వం ఆలోచనలను ఆచరణలో పెట్టేందుకు "మహిళా మిత్ర" పేరుతో ప్రత్యేక విభాగాన్ని రాష్ట్రంలోనే ప్రపధమంగా ఏర్పాటు చేసి, తద్వారా భద్రత మరియు రక్షణ కలిగించడమే కాకుండా వివిధ సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తూ మహిళల్లో చైతన్య స్ఫూర్తిని నింపి, స్నేహపూర్వకమైన వాతావరణం కల్పిస్తూ వారి అభివృద్ధి కోసం విజయవాడ నగర పోలీస్ శాఖ కృషి చేస్తున్న విషయం విధితమే.

మహిళా మిత్రలో భాగంగా విజయవాడ నగరంలో మహిళా రక్షణ పేరుతో ఒక కేంద్రాన్ని ది.4.7.18న ఏర్పాటు చేసి, మహిళా పోలీస్‌స్టేషన్ సమీపంలో ఈ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కేంద్రం నందు మహిళలకు సంపూర్ణ సహాయ సహకారాలు అందించబడతాయి. ఏదైనా సమస్యపై పోలీస్ స్టేషన్‌కు వెళ్ళడానికి సంకోచిస్తే నేరుగా ఈ కేంద్రానికి వచ్చి తమ సమస్యలను విన్నవించుకొని సరైన పరిష్కారము పొందవచ్చు. ఈ మహిళా రక్షణ కేంద్రంలో ముఖ్యంగా బాలికలు మరియు మహిళల కోసం ప్రభుత్వం అందిస్తున్న వివిధ కార్యక్రమాలను పొందుపర్చి, ఆయా కార్యక్రమాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది

ఈ నేపథ్యంలో విజయవాడ నగరంలో మహిళలు స్వేచ్ఛగా తిరగాలనే ఉద్దేశంతో, మహిళలకు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు మరియు రోడ్లపై మహిళలను ఆటపట్టించే ఆకతాయిలకు చెక్ పెట్టాలనే ఉద్ధేశంతో విజయవాడ పోలీస్ శాఖ మహిళా రక్షక్ బృందాలను ఏర్పాటు చేసి, విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో సమస్యాత్మక ప్రదేశాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో మహిళలు మరియు యువతులపై ఈవ్‌టీజింగ్‌కు పాల్పడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకుని, పట్టుబడ్డ ఈవ్‌టీజర్లలో మార్పు తీసుకువచ్చేందుకు కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహిస్తున్న విషయం విధితమే.

ఈ నేపథ్యంలో విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో వివిధ ప్రదేశాల్లో అదుపులోకి తీసుకున్న మొత్తం 71 మంది ఈవ్‌టీజర్లకు, ది.23.07.2018 మహిళా రక్షణ కేంద్రంలో క్రైం డిసిపి శ్రీమతి షిరీన్ బేగం గారు కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహింహించగా, వీరికి స్త్రీ యొక్క ఔనత్యం గురించి, ఈవ్‌టీజింగ్ చేయడం వలన జరిగే నష్టాల గురించి మరియు ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే విధించే చట్టాల గురించి వివరించడంతో పాటు జీవితంలో జరిగే పొరపాట్లను మనిషి సరిదిద్దుకుని, మంచి పనులకు శ్రీకారం చుట్టాలని యువత పెడదోవ మార్గాన్ని విడనాడాలని లేక పోతే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈవ్‌టీజర్లకు తెలియజేయడం జరిగింది.

ఈ క్రమంలో నగరంలోని ప్రజలు కూడా వారి వారి ఏరియాలో ఏక్కడైనా ఈవ్‌టీజింగ్ లేదా మహిళలను వేధించడం వంటివి జరుగుతుంటే వారు డయల్ 100కు, 4Th లయన్ యాప్‌ద్వారా సమాచారాన్ని అందిస్తున్నారు. ఈ సమాచారం అందుకున్న కంట్రోల్‌రూం పోలీసులు వెంటనే అక్కడ దగ్గర్లోని మహిళా రక్షక్ బృందాలకు తెలియజేయటం, మహిళా రక్షక్ బృందాలు సంఘటనా స్థలానికి చేరుకుని ఈవ్‌టీజింగ్‌ను అరికట్టడం జరుగుంది.

ఈ కౌన్సిలింగ్ కార్యక్రమంలో విజయవాడ క్రైం డిసిపి శ్రీమతి షిరీన్ బేగం, మహిళా పోలీస్‌స్టేషన్ ఏసిపి శ్రీ నాయుడు, వాసవ్య మహిళా మండలి కౌన్సిలర్లు, మహిళా మిత్ర కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

--- xx ---